సిరి ...People Voice

## సిరి ఫిర్యాదుల విభాగం

సమస్య మీది... పరిష్కార మార్గం మాది

ఏ ప్రభుత్వ శాఖలోనైనా అవినీతి ఉన్నా లేదా మీరు ఏ శాఖ నుండి అయిన ఇబ్బందికి గురి అవుతున్నా మీ దృష్టిలో ఏదైనా సమస్య ఉంటే సిరి పత్రికకు తెలపండి. మీ దగ్గర ఉన్న సమాచారాన్ని సిరి న్యూస్ కు సమాచారం అందించండి. మీ సమాచారాన్ని

**96978 89922, 77023 44303**

నంబరుకు వాట్సప్ చేయండి. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచబడుతుంది.



తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com


గురువారం, జులై 31, 2025 | సంపుటి-1 సంచిక-231 పేజీలు-10

The Largest Readers Local Digital Daily


# పీహెచ్‌సీలలో రక్త నమూనాల సేకరణ బంద్ !

## మెదక్ జిల్లా పీహెచ్‌సీలలో దుస్థితి

- వారం రోజులవుతున్నా పట్టించుకోని వైనం
- నిద్రావస్థలో వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు
- రోగ నిర్ధారణ లేక ప్రజల అవస్థలు
- నమూనాల తరలింపుకు కారుకు బదులు బైక్ వాడుతున్న వైనం
- అక్రమార్కులకు వత్తాసు పలుకుతున్నవైద్య సిబ్బంది
- సేకరించే వ్యక్తికి రోడ్డు ప్రమాదం
- ఐదు పీహెచ్‌సీలలో ఆగిపోయిన నమూనాల సేకరణ



వివరాలు 7లో

అసలే సీజనల్ వ్యాధుల కాలం. తీవ్ర జ్వరంతో జనం మంచాన పడుతున్నారు. డెంగీ, మలేరియా, ఇతర సీజనల్ వ్యాధులతో ప్లేట్ లేట్స్ కూడా తగ్గిపోతున్నాయి. రక్తంలో ఇన్‌ఫెక్షన్లు వస్తున్నాయి. అలాంటి పరిస్థితుల్లో వ్యాధిని గుర్తించడంతో పాటు ప్లేట్‌లెట్స్ తగ్గి పోయా-యా..? రక్తం ఎంతశాతం ఉంది..? రక్తంలో ఇన్‌ఫెక్షన్ ఎంత ఉందో తెలుసుకునేందుకు ముందుగా చేసేది రక్తపరీక్ష. దీంతో పాటు మరికొన్ని రక్త పరీక్షలు కూడా చేస్తారు. కానీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రక్త నమూనాలు సేకరణ లేకపోవడంతో రోగులు అవస్థలకు గురవుతున్నారు. కేవలం అధికారుల నిర్లక్ష్యం, అవినీతి వల్ల రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అంతేగాకుండా రక్తనమూనాలను కచ్చితంగా కారులోనే తీసుకెళ్ళాల్సి ఉండగా కొందరు ఏజెంట్లు బైక్‌లపై తీసుకెళ్తూ రోగులకు సరియైన నిర్ధారణ ఫలితాలు రాకుండా చేస్తున్నారు. తాజాగా ఓ ఏజెంట్ బైక్‌పై వెళ్తూ ప్రమాదానికి గురికావడంతో గత వారం రోజులుగా సదరు పీహెచ్‌సీలలో రక్తనవ-ూనాల సేకరణ నిలిచిపోయింది. దీంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. (ప్రత్యేక ప్రతినిధి - సిరిన్యూస్)





6

- రూ. 1.56 కోట్లతో నిర్మించినా తెరుచుకోని ఆసుపత్రి
- వైద్య సిబ్బంది, పరికరాల లేమితో ప్రజలకు తీవ్ర అసౌకర్యం
- ప్రారంభానికి రూ. 15 లక్షల అదనపు నిధుల అవసరం

## భవనం సిద్ధం అందని వైద్యం

## మీనాక్షి నటరాజన్ పర్యటన విజయవంతం చేయాలి

- మంత్రి దామోదర్ రాజనర్సింహ

4



## ఈ అభాగ్యురాలికి దిక్కెవరు..!?

- ఆపన్నుల కోసం ఎదురుచూపులు
- భర్త అకాల మరణంతో బతుకు భారం
- గుంట భూమి లేదు.. నిలువు నీడ లేదు
- రేషన్ కార్డు లేక తినడానికి గింజలు రాక
- శిథిలమైన పూరి గుడిసెలోనే నివాసం
- చిన్న కుమారుని విడవలేక కూలీ పనికి పోలేక

6

